January 2016 జనవరి 2016

Rights without duties make anarchy Duties without rights make slavery
- Francis Bacon

విజిలెంట్

A Monthly Journal of SBISUHC

Eternal Vigilance is the price of liberty - Jawaharlal Nehru

# కార్మిక చట్టాల సవరణ - తదనంతర పరిణామాలు

నూతన సంవత్సరానికి స్వాగతము పలుకుతూ గడిచిన సంవత్సరకాలములో జరిగిన ప్రముఖ సంఘటనలను ప్రస్తావిస్తూ, సాధించిన విజయాలను క్రోడీకరిస్తూ వ్యాసాలను ప్రచురించడము, సంవత్సరం ముగింపు సందర్భంగా ఆనవాయితీగా జరిగే ప్రక్రియ. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వము చేపడుతున్న ఆర్థిక సంస్కరణలు తద్వారా కార్మిక చట్టాల సవరణ, మరియు విదేశీ పెట్టుబడుల విధానాలలో శీఘ్రగతిన చోటుచేసుకుంటున్న మార్పులవల్ల కార్మికసంఘాలు ప్రత్యేకంగా సమాయత్తమవవలసిన ఆవశ్యకత ఉందనే చెప్పాలి.

ప్రపంచ కార్మికశక్తిలో 10శాతము మాత్రమే వ్యవస్థీకృతరంగంలో (Organised Sector) ఉండగా మిగతా 90 శాతము అవ్యవస్థీకృత రంగంలో (Unorganised Sector) ఉంది. మనదేశంలో కార్మికులు 7.93 నిష్పత్తిలో వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలలో పనిచేస్తున్నారు. అయితే గత దశాబ్దకాలంగా మనదేశంలో సమాచార-సాంకేతిక రంగాలలో సంభవించిన విప్లవాత్మక మార్పులను పరిగణనలోకి తీసుకోకుండ ఈ గణాంకాలను సాధారణంగా ప్రస్తావించడము జరుగుతుంది. సమాచార-సాంకేతిక (IT) రంగంలో జరుగుతున్న విస్తృత అభివృద్ధి వలన లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు వస్తున్నా వారందరిని వ్యవస్థీకృత రంగ ఉద్యోగులుగా పరిగణించలేము. ఒక IT కంపెని ఏ క్షణమైనా తమ ఉద్యోగుల సంఖ్యను కుదించుకొనే వెసులుబాటు కలిగి ఉండటము, తమ సంస్థను మరో ప్రదేశానికి మార్చే అవకాశం ఉండటం వలన ఈ రంగంలో పనిచేసే కార్మికులను అవ్యవస్థీకృత రంగ కార్మికులుగా పరిగణించవలసి వస్తుంది.

ప్రభుత్వము ఇప్పటివరకు వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలను చట్ట పరంగా నిర్వహించలేదు. 2000 సం॥లో Trade Unions Act (1926) కు సవరణ చేస్తూ మొదటిసారిగా ఈ రంగాల గురించి ప్రస్తావించడము జరిగింది. ఈ సవరణ ద్వారా కార్మిక సంఘ చట్టం (1926) సెక్షన్ 22 ప్రకారము బయటి వ్యక్తులు వ్యవస్థీకృత రంగంలో నలుగురు మరియు అవ్యవస్థీకృత రంగంలో 50 శాతము వరకు ఆఫీస్ బేరర్స్‌గా ఉండవచ్చని నియంత్రించడము జరిగింది. కాని ఈ రెండు రంగాలకు సరైన నిర్వచనము ఇవ్వలేదు. అటు ప్రభుత్వము మరియు యాజమాన్యాలుగాని, ఇటు కార్మిక సంఘాలుగాని ఈ రెండు రంగాలను చట్టపరంగా నిర్వచించడము అత్యవసరమని భావించలేదు.

ప్రస్తుత కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా సవరించడము ద్వారా కొత్త పరిశ్రమల స్థాపనకు మార్గము సుగమమవుతుందని తద్వారా విదేశీ పెట్టుబడులను (Make in India) ఆకర్షించవచ్చని ఇప్పుడున్న NDA ప్రభుత్వ ప్రగాఢ విశ్వాసము. రాజ్యసభలో చాలినంత సంఖ్యాబలం ప్రస్తుత NDA ప్రభుత్వానికి లేకపోవడము వలన ఈ కార్మిక చట్టాల సవరణబిల్లు ఆమోదం పొందలేదనేది ఒక వాదన. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టి తాను పాలిస్తున్న రాజస్థాన్, గుజరాత్ మరియు మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలలో కార్మిక చట్టాల సవరణ చేయడం జరిగింది. అయినా ఆయా రాష్ట్రాలు పత్రికాముఖంగా పరిశ్రమల తరలిరాకకు పూర్తినిడివి ప్రకటనలు గుప్పిస్తున్న మరియు ఐదు నక్షత్రాల హోటళ్ళలో సమావేశాలు నిర్వహిస్తున్న తీరును బట్టి చూస్తే సంబంధిత రాష్ట్రాలకు పరిశ్రమల రాక గణనీయంగా జరగలేదనేది అవగతమవుతుంది.

పరిశ్రమలచట్టం, పారిశ్రామిక వివాదాలచట్టం, అప్రెంటిస్ చట్టం మరియు ఒప్పంద కార్మికుల చట్టాలకు సవరణలను కేంద్ర ప్రభుత్వము ప్రతిపాదించినప్పుడు, కార్మిక వర్గాలు వాటి సంఘాలు తీవ్రస్థాయిలో నిరసనను తెలిపాయి. అప్రెంటిస్ చట్టానికి ప్రతిపాదించిన సవరణ ప్రకారము ఏ సంస్థకైన తన ఉద్యోగుల సంఖ్యలో 10వ వంతు వరకు శిక్షణకాల ఉద్యోగులుగా, యాజమాన్య నిర్దేశిత కాలపరిమితి వరకు నియమించుకొనే వెసులుబాటు ఉంటుంది. కాని ఈ సవరణలో శిక్షణ కాలము పూర్తిచేసిన ఉద్యోగులను ఆయా సంస్థలలో శాశ్వత ప్రాతిపాదికన

నియమించాలనే నిబంధన లేకపోవవడము గమనించ దగ్గ ముఖ్య విషయము. ఈ సవరణ పర్యవసానంగా శాశ్వత ప్రాతిపాదికన ఉద్యోగుల నియామకాలు నిలిచిపోవడమేగాక శిక్షణకాల ఉద్యోగులు శ్రమదోపిడికి గురయ్యే అవకాశాలు మెండుగా ఉండటము వలన కార్మిక సంఘాలు దీనిని తీవ్రస్థాయిలో వ్యతిరేకించాయి. పారిశ్రామికవాడగా పేరుగాంచిన థానే లాంటి పట్టణంలో ఒక ప్రముఖ సంస్థలో ఎల్లప్పుడు 150మంది శిక్షణకాల ఉద్యోగులు, అంతకంటే తక్కువ సంఖ్యలో శాశ్వత ప్రాతిపదికన నియమిత ఉద్యోగులు పనిచేస్తున్నారంటేనే ఈ అప్రెంటిస్ చట్టం యాజమాన్యాల చేతిలో ఎలా నీరుగారిపోతుందో మనకు అవగతమవుతుంది.

ఒప్పంద కార్మికుల చట్ట సవరణ ద్వారా పరిశ్రమలకు 50శాతము వరకు ఈ తరహా కార్మికులను నియమించుకొనే వెసులుబాటు కలుగుతుంది. ఇది మరో తరహా కార్మికుల శ్రమ దోపిడనే చెప్పాలి.

'లేబర్ కోడ్' పేరున పారిశ్రామిక ఉద్యోగ నియామక చట్టం మరియు కార్మిక సంఘాల చట్టాలను సవరణలు చేయాలని కేంద్రప్రభుత్వము భావిస్తోంది. ఉద్యోగుల సంస్థాగత విచారణ విధానాన్ని కూడా మార్చాలనే ప్రయత్నం జరుగుతోంది. ఇప్పుడున్న కార్మిక న్యాయస్థానము (లేబర్ కోర్టు) మరియు మధ్యవర్తిత్వ సంఘము (బోర్డు ఆఫ్ ఆర్బిట్రేషన్)లకు బదులుగా ఇండస్ట్రియల్ మరియు నేషనల్ ట్రిబునల్స్ ఉద్యోగుల తొలగింపు కేసులను పరిష్కరించాలని ప్రభుత్వము భావిస్తోంది. కార్మిక సంఘాల చట్టానికి ప్రభుత్వము చేయతలపెట్టిన మరో ముఖ్య సవరణ వ్యవస్థీకృత రంగంలో బయటి వ్యక్తులు నాయకులుగా ఉండటాన్ని పూర్తిగా నిషేధించడము మరియు అవ్యవస్థీకృత రంగంలో కేవలము ఇద్దరిని మాత్రమే నాయకులుగా ఉండటానికి అనుమతించడము. ఏ సంస్థలోనైనా పనిచేసే కార్మికులు సంఘాన్ని ఏర్పాటుచేయదలచుకుంటే ఉద్యోగుల సంఖ్యలో 10శాతము మంది ఖచ్చితంగా ఉండాలనేది ప్రతిపాదనలో ఉన్న మరో సవరణ. పారిశ్రామిక వివాదాల చట్టంలోని చాప్టర్ 5-బి ప్రకారము ఒక సంస్థలో కార్మిక సంఘం ఏర్పరచుకోవాలంటే కనీసము 100మంది ఉద్యోగులు ఉండాలనేది నిబంధన. దీనిని సవరించి ఆ సంఖ్యను 300కు పెంచాలనేది ప్రభుత్వయోచన. ఈ సవరణే గనక జరిగితే ప్రస్తుతమున్న పరిశ్రమలలోని శాశ్వత ఉద్యోగులపై ప్రభావము చూపడమేగాక, వ్యవస్థీకృతరంగంలో పారిశ్రామిక సంబంధాలకు తీవ్రవిఘాతము కలిగే అవకాశము లేకపోలేదు. ఈ పరిణామము కార్మికసంఘ సభ్యుల సంఖ్యను కుదించి తాత్కాలిక ఉద్యోగుల లేక ఒప్పంద కార్మికుల నియామకానికి దారితీస్తుంది.

విదేశీ పెట్టుబడులు రప్పించడానికి గాని లేక విదేశీ సంస్థలు నెలకొల్పడానికి గాని ఈ సవరణ ఏ విధంగాను దోహదపడదు. ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్ మరియు మొబైల్ ఫోన్ రంగాలలో మనదేశంలో నెలకొల్పిన ఏ విదేశీ సంస్థ అయినా కనీసము 300మంది కార్మికులకు తగ్గకుండ కలిగి ఉండటము ఇందుకు ఉదహరించవచ్చు.

ప్రారంభంలోనే మూసివేసే ప్రమాదము ఏ విదేశీ సంస్థకు ఏర్పడదు. దేశంలోని ప్రస్తుత కార్మిక చట్టాల పరిధిలోనే తమకు అవసరమైన తాత్కాలిక, ఒప్పంద మరియు శాశ్వత ఉద్యోగులను నియమించుకొనే వెసులుబాటు విదేశీ సంస్థలకు ఉంటుంది. విదేశీ సంస్థలు నెలకొల్పడానికి మనదేశంలోని కార్మిక చట్టాలు అడ్డంకి కావనేవి ఆది నుండి కార్మికసంఘాల వాదన. భూలభ్యత, నిరంతర విద్యుత్తు సరఫరా, నీరు, రహదారులు మరియు ఇతరత్ర మౌలిక సదుపాయాల కల్పనతోపాటు వివిధ ప్రభుత్వ విభాగాలు పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతి మంజూరిలో తీసుకుంటున్న కాలవ్యవధిలాంటి ఎన్నో విషయాలు ఒక సంస్థ ఏర్పాటులో ముఖ్యభూమిక నిర్వహిస్తాయనేది జగద్విదితము. మనదేశ ప్రధాని శ్రీ నరేంద్రమోడిగారు రెండవ దఫా అమెరికాలో పర్యటించినప్పుడు అక్కడి పారిశ్రామిక వేత్తలు పైన పేర్కొన్న సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించారే తప్ప దేశంలోని కార్మిక చట్టాల గురించి అందులో ప్రస్తావించకపోవడము గమనార్హం.

పారిశ్రామిక వివాదాల చట్టములోని చాప్టర్ 5-బి సవరణను ఇప్పుడున్న సంస్థలు తమకు అనుకూలంగా మలచుకొనే అవకాశము ఉండటము వలన భవిష్యత్తులో శాశ్వత ఉద్యోగుల మనగడే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితులు నెలకొంటాయి.

2016 సం॥లో కార్మికుల కొరకు ప్రభుత్వము ప్రకటించిన కనీసవేతన పెంపుదల, ప్రసూతి సెలవు పరిమితిపెంపు, సవరించిన బోనస్ యాక్ట్ 2016 ప్రకారము బోనస్ చెల్లింపు, ఏడవ వేతన సంఘం సిఫార్సుల అమలువంటి అంశాలు కొన్ని వర్గాల ఉద్యోగుల స్థితిగతులను నిస్సందేహంగా మెరుగుపరుస్తాయి.

ఆర్థిక సంస్కరణల ముసుగులో ప్రభుత్వము తలపెట్టిన వివిధ చట్టాల సవరణ వలన కార్మిక సంఘాల మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదము పొంచి ఉంది. 2015లో సెప్టెంబరు 2వ తేదీన దేశంలోని అన్ని కార్మిక సంఘాలు ఒక రోజు సమ్మెను జరిపి తమ నిరసనను తీవ్రస్థాయిలో తెలిపాయి. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరిని సమర్థవంతంగా అడ్డుకోవడానికి కార్మికలోకం సంఘటితమై మరింత బలోపేతము కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటర్ సర్కిల్ వాలీబాల్ టోర్నమెంటు



**2015-16** ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటర్ సర్కిల్ వాలీబాల్ టోర్నమెంటు మన సర్కిల్ వెల్ ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నవంబరు 30 నుండి డిసెంబరు 3 వరకు నిర్వహించారు.

నవంబరు 30న మన సర్కిల్ ఛీఫ్ జనరల్ మేనేజరు శ్రీ హరదయాల్ ప్రసాద్ ఈ టోర్నమెంట్‌ను ఆరంభించారు. ఈ కార్యక్రమంలో మన ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కా॥ ఎం.వి.మురళి మరియు ఆఫీసర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు కా॥ డి.టి. ఫ్రాంకో రాజేంద్ర దేవ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ టోర్నమెంట్‌లో అన్ని సర్కిల్స్ మరియు ఎస్.బి.బి.జె టీమ్‌లు పాల్గొన్నాయి. దాదాపు 20మంది జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లు పాల్గొన్నారు. మూడు రోజులు జరిగిన ఈ పోటీలలో హైదరాబాదు, చెన్నై, అహ్మదాబాదు సర్కిల్ మరియు ఎస్.బి.బి.జె. టీమ్‌లు సెమీఫైనల్స్‌కు చేరాయి. సెమీఫైనల్స్‌లో హైదరాబాదు, అహ్మదాబాదు టీమ్‌ల మరియు చెన్నై, ఎస్.బి.బి.జె టీమ్‌ల మధ్య జరిగిన పోటీలో హైదరాబాదు సర్కిల్, చెన్నై సర్కిల్ జట్టులు ఫైనల్స్‌కు చేరుకొన్నాయి.







డిసెంబరు 3న జరిగిన ఫైనల్‌లో నిరుటి విజేత అయిన చెన్నై సర్కిల్ టీమ్ హైదరాబాదు సర్కిల్ టీమ్ పై గెలిచి 2015-16 ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటర్ సర్కిల్ వాలీబాల్ టోర్నమెంటు విజేతగా నిలిచింది.

ఆరోజు జరిగిన ముగింపు కార్యక్రమంలో హైదరాబాదు సర్కిల్ జనరల్ మేనేజరు శ్రీ అశ్విన్ మెహతా, మన యూనియన్ హెడ్ క్వార్టర్సు డి.జి.యస్. కా॥ ఎన్. రాధాకృష్ణన్, ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కా॥ బి. సుక్కయ్య, ప్రధాన కార్యదర్శి కా॥ జి.సుబ్రమణ్యం పాల్గొని పోటీలలో గెలుపొందిన విజేతలకు ట్రోఫీలను, పతకాలను అందజేశారు.

హైదరాబాదు సర్కిల్ వెల్‌ఫేర్ కమిటీ సెక్రటరీ కా॥ టి.సత్యన్నారాయణబాబు పర్యవేక్షణలో ఈ పోటీలను ఘనంగా నిర్వహించారు.

## విరాళాలు

| పేరు | బ్రాంచి | విరాళం |
|---|---|---|
| బి.బి.టి. సాయి | గాంధీనగర్, విజయవాడ | 10,116/- |
| టి. సంజీవరెడ్డి | బనగనపల్లి | 5,000/- |
| కె.జి. శంకరరావు | బకువ | 2,500/- |
| జి.వి.వి. సురేంద్రకుమార్ | ఎల్.సి.పి.సి. విజయవాడ | 1,116/- |
| బి. కామేశ్వరరావు | ఎన్.ఆర్.ఐ. విజయవాడ | 1,116/- |
| ఎ. సునీత | కంకిపాడు | 1,116/- |
| పి. పార్వతి | కడియం | 1,116/- |
| అల్లాజి షేక్ | ఓల్డ్ మలక్‌పేట్ | 1,116/- |
| ఎం. రామయ్య | కంబం | 1,116/- |
| జి. సంజీవ | IE వరంగల్ | 516/- |

**యూనియన్‌పై అభిమానంతో విరాళాలనందించిన ఈ కామ్రేడ్లందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.**

## సభలు - సమావేశాలు

### విజయవాడ మాడ్యుల్ - కృష్ణా రీజియన్-2 రీజనల్ కమిటీ మీటింగ్




విజయవాడ మాడ్యుల్, కృష్ణా రీజియన్-2 రీజనల్ కమిటీ మీటింగ్ నందిగామ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో జనవరి 31వ తేదీన ఉదయం 10 గం॥లకు ఉత్సాహభరితమైన పండుగ వాతావరణంలో జరిగింది.

మీటింగ్‌కు విచ్చేసిన మాడ్యూల్ నాయకులకు సభ్యులు నృత్యాలతో, డప్పు వాయిద్యాలతో, నినాదాలతో సాదర ఆహ్వానం పలికి సభా మందిరానికి తోడ్కొని వెళ్ళారు.

ఈ సమావేశానికి ఈ రీజియన్ ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కా॥వి.భవానీ ప్రసాద్ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశానికి ఈ రీజియన్‌లోని అన్ని యూనిట్స్ లోకల్ సెక్రటరీలు, అధిక సంఖ్యలో సభ్యులు హాజరై తమ ఉత్సాహాన్ని, ఆనందాన్ని ప్రదర్శించి మరింత శోభను చేకూర్చారు.

మొట్టమొదటిగా మన దివంగత నేత కా॥వై.తారకనాథ్ గారికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమానికి శుభారంభం పలికారు.

ఈ సమావేశంలో పాల్గొన్న లోకల్ సెక్రటరీలు తమ తమ యూనిట్లలోని సమస్యల మీద చర్చించారు. సుదీర్ఘంగా కొనసాగిన ఈ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అనేక సందేహాలను, సమస్యలను నివృత్తి చేస్తూ సభ్యులకు సలహాలు, సూచనల గురించి మాడ్యూల్ డి.జి.యస్.కా॥పి.యల్.ప్రకాష్ మరియు రీజియన్ ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కా.వి.భవానీ ప్రసాద్ విపులంగా వివరించారు.

ఈ సమావేశంలో మాడ్యుల్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కా॥జి.వి.రమణ, కృష్ణా రీజియన్-2 రీజినల్ సెక్రటరీ కా॥కె.శ్రీనివాసమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ (Ex-servicemen) కా॥జి.వి.యస్‌భాస్కరరావు, మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ (సబ్‌స్టాఫ్) కా॥ ఆదాంరాజు ప్రసంగించారు.

నందిగామ బ్రాంచి లోకల్ సెక్రటరీ కా॥మత్తయ్య మరియు యూనిట్ సభ్యులు ఈ సమావేశానికి తగిన ఏర్పాట్లను చేసి విజయవంతంగా జరుపుకోవడానికి తోడ్పడ్డారు. నందిగామ యూనిట్ కమిటీ సభ్యుడు కా॥ప్రసాద్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

---

### విజయవాడ మాడ్యూల్ - క్యాష్-ఇన్‌ఛార్జీల మీటింగ్




జనవరి 3వ తేదీ 2016న విజయవాడ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు ఆవరణలో మాడ్యూల్ క్యాష్ ఇన్‌ఛార్జీల సమావేశం జరిగినది.

మాడ్యూల్‌లోని అన్ని యూనిట్ల నుండి పెద్ద సంఖ్యలో క్యాష్ ఇన్‌ఛార్జీలు పాల్గొన్న ఈ సమావేశానికి మాడ్యూల్ డి.జి.యస్. కా॥ పి.ఎల్.ప్రకాష్ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న క్యాష్ ఇన్‌ఛార్జీలు తాము నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు మీద చర్చించారు. సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన అనేక సందేహాలను, సమస్యలను నివృత్తి చేస్తూ సభ్యులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి డి.జి.యస్. కా॥పి.ఎల్.ప్రకాష్ విపులంగా వివరించారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ జనరల్ సెక్రటరీలు కా॥జి.వి.రమణ, కా॥వి.భవానీ ప్రసాద్, రీజనల్ సెక్రటరీలు కా॥జి.వి.ఎస్ ప్రసాద్, కా॥బి.త్రిమూర్తులు, కా॥కె.శ్రీనివాస మూర్తి, కా॥వి.ఎస్.ఆర్.శేఖర్, కా॥జె.పి.మధుబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కా॥జి.ఎస్.ఎన్.మూర్తి, కా.జి.వి.ఎస్.భాస్కరరావు, కా॥అదామ్ రాజు పాల్గొన్నారు.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు లోకల్ సెక్రటరీ కా॥కె.రఘుబాబు మరియు కమిటీ సభ్యులు ఈ సమావేశానికి తగిన ఏర్పాట్లు చేసి విజయవంతంగా సమావేశం నిర్వహించడంలో తోడ్పడ్డారు.

## WORKSHOP ON DISCIPLINARY PROCEEDINGS







A workshop on Disciplinary Proceedings was conducted by All India State Bank of India Staff Federation under the auspices of UNI Global Union at Hotel Minerva Grand, Secunderabad from 19th to 21st December 2015, in which office-bearers from various unions from different sectors have participated.

Com. H. Ganapathy, former President of State Banks' Staff Union (Chennai Circle) and Com, K.L. Narasimhan, a retired comrade of Bhopal Circle along with Com. M.V. Murali and Com. V.V.S.R. Sarma, President and General Secretary of our union respectively, enthused the participants with their briefings on various aspects involved in the procedure relating to disciplinary proceedings. The workshop also contained slide presentations on the procedure relating to disciplinary proceedings that concluded with a short film on Model Enquiry.

Bro. Rajendra Kumar Acharya from Nepal, Director UNI Apro TUD representing the UNI Global Union inaugurated the workshop and was present on all the three days. Speaking at the valedictory function Br. Acharya appreciated the great role and strenuous efforts of Com. M.V. Murali, our President in the successful conduct of the Workshop. He also said such workshops need to be conducted in future also with required changes. The valedictory was also attended by Com. J.S.R. Prasad, National Director, UNIDOC, Hyderabad.





జీవునిపట్ల ఉండాల్సింది ప్రేమకాదు, పరమ పవిత్రమైన సేవాభావం.

## HOW LACK OF SLEEP MAY LEAD TO DIABETES

Troubled sleep has been linked to many health issues like weight gain, attention disorder and forgetfulness. But did you know that sleep deprivation that makes you feel grumpy can also put you at the risk of diabetes? And this may be specially true for women.

A new study, published in the journal Diabetologia, indicated that women who suffer from sleeping disorders are at an increased risk of developing type 2 diabetes. It adds that those who suffer from two or more sleep disorders such as difficulty in sleeping, frequent snoring and sleep apnea are at the higher risk which ranges from 47 percent for one sleep disorder to more than four times the risk for four different sleeping problems combined.

"Sleeping difficulty was significantly associated with Type 2 diabetes. This association was partially explained by associations with hypertension, body mass index (BMI) and depression symptoms, and was particularly strong when combined with other sleep disorders,".

The findings highlight the importance of good sleeping patterns and getting enough sleep for preventing Type 2 diabetes, the researchers noted. The study also provides evidence to clinical physicians and public health researchers for future diabetes prevention among a high-risk population with multiple sleep disorders.

To reach this conclusion, researchers analysed data from 133,353 women without diabetes, cardiovascular disease and cancer at baseline in two major epidemiological studies. A total of 6,407 cases of Type 2 diabetes developed during up to 10 years of follow-up.

Previous studies have also pointed out that sleep is as important as exercise and your diet when it comes to the risk of diabetes. Diabetes occurs when you can't properly break down. When you don't get enough sleep, your body feels fatigued and your body's stress-control center as well as the balance of hormones is affected. This can impact the regulation of glucose and hence put you at a higher risk of developing diabetes. This is, of course, is one of the dangers of sleep deprivation - others include heart disease, skin ageing and depression. So, make sure you rest up!

## WILL ENSURE PUBLIC SECTOR BANKS HAVE ADEQUATE CAPITAL : SINHA

***Says Centre has already chalked out plan of action under Indradhanush scheme to revitalise banks***

Minister of State for Finance said that the Centre is going to stand by public sector banks in enabling them meet Basel-III norms.

He said "As part of Indradhanush, we have exactly laid out how capital will flow to banks and we are working with the banks to ensure adequate capital."

He observed that the government had unleashed transformational forces to change the structure of the banking sector.

The government, he said, had given 23 licences (two universal banks, 11 payments banks and 10 small banks) to change the nature of competition, benefiting consumers in the bargain as all had to compete for deposits, offer better service, do finer pricing of products besides enhancing coverage.

The introduction of Indradhanush, he said, is the most sweeping reform agenda for PSBs and is aimed at controlling bad loans, reviewing asset quality, provisioning for bad loans and, hence, ascertaining the capital support required for meeting Basel-III norms.

### Corporate governance

He said that the government had strengthened corporate governance in PSBs by separating the posts of Chairman and MD, giving them sufficient tenure to turn things around; set up the Bank Board Bureau to change the way appointments are made to bank boards in order to bring in capable people; and made HR processes more robust.

He felt that though the bankruptcy code was yet to be implemented, all other mechanisms such as the joint lender forum corporate debt restructuring and strategic debt restructuring had been implemented to efficiently tackle the issue of stressed assets in the banking sector.

He lauded PSBs and cooperative banks for covering all Indian households under the Pradhan Mantri Jan Dhan Yojana, which he said had become a benchmark globally for social banking.

*Courtesy :* **Business Line**

## BANK UPDATES



- It has been decided to do away with the prior approval of controller for the auction of gold (P segment gold loans), however, the prior approval of Branch Manager will be required before auction of gold ornaments.
- To migrate the high value corporate transactions onto Mobile Banking, 'State Bank Anywhere-Corporate' mobile app has been rolled out for Khata+, Vyapaar and Vistaar users of CINB.
- A Group Term Policy on 15.06.2015 from SBI Life Insurance Co. Ltd., has been obtained covering outstanding in home loan accounts of employees opened under Individual Housing Loan Scheme (IHLS) on or after 01.10.2014, under the four product codes.
- SBI Skill Loan Scheme replaces the existing SBI Loan Scheme for Vocational Education and Training.
- Cheque book facility is available in the loan accounts opened under OD against Gold-Liquid Gold scheme.
- To simplify the loan sanctioning process, SBOD-MUDRA Loan scheme up to Rs.5000/- under PMJDY has been modified.
- REH BU- HOME LOANS: In order to bring uniformity in the interpretation of relevant instructions and remove any unintended ambiguity inherent therein, clarifications on operating instructions have been issued.



## RBI PUSHES FOR BANK BRANCH IN EVERY VILLAGE WITH OVER 5000 RESIDENTS

Reserve Bank of India today said that every village with a population over 5,000 should have a bank branch by March 2017 and asked the SLBC's to identify such villages without a bank branch in their state. Earlier in 2012, State Level Bankers' Committee (SLBC) Convenors were asked to prepare a roadmap to provide banking services in all unbanked villages with population less than 2,000.

For increasing bank penetration and financial inclusion, brick and mortar branches are an integral component, RBI said in a notification today, and said it has decided to focus on villages with population above 5,000 without a bank branch of a scheduled commercial bank.

"Accordingly, banks are advised to identify villages with population above 5,000 without a bank branch of a scheduled commercial bank in their state", RBI said.

*Courtesy :* **Business Line**

## FASCINATING FACTS

- There are more insects in the world than all other animals combined
- Giraffes can't swim
- An elephant's trunk can hold over 5 litres of water
- Bull's can run faster uphill than down
- A shark's teeth are literally as hard as steel
- A moth has no stomach
- Grasshoppers have white blood
- It takes 4 hours to hard boil an ostrich egg
- New York was once called New Amsterdam
- There is 200 times more gold in the world's oceans than has been mined
- Brazil got its name from the Brazilian nut (not the other way around)
- The moon orbits the Earth every 27.32 days
- More than 75% of all countries are north of the equator
- Yugoslavia is bordered by 7 other countries
- Hawaii officially became apart of the US in 1900
- The D.C. in Washington D.C. stands for District of Columbia
- New York contains 920km (571miles) of shoreline
- Flys always launch backwards for a quick getaway
- A cheetahs top speed is 114kph (70mph)
- Horses sleep standing up
- A jellyfish is 95% water
- Bats are the only mammals that fly
- A cat uses its whiskers to determine if a space is too small to squeeze through
- Every day 7% of the US eats at McDonalds
- A snail can sleep for 3 years
- Tigers have striped skin as well as fur
- Crocodiles are colour blind
- A chameleons tongue is twice the length of its body
- Dogs sweat through the pads on their feet
- Hippopotamuses are born under water
- Bananas grow pointing upwards.
- Whales can't swim backwards
- Camels are born without humps
- Only female mosquitoes bite
- Tarantula spiders can survive 2 and a half years without food

**హడావుడి వల్ల ఎలాంటి లాభం ఉండదు. ఇది ఉన్నవారు ఎప్పటికైనా నష్టపోతారు.**

## e-CIRCULARS ISSUED DURING DECEMBER - 2015

STAFF : AWARD PROMOTION FROM SUBORDINATE TO CLERICAL CADRE
CDO/P&HRD-IR/71/2015 - 16 DATED 2/12/2015

MASTER CIRCULAR SBI STUDENT LOAN SCHEME
NBG/PBU/PL-EDUCATION/48/2015 - 16 DATED 2/12/2015

SABBATICAL LEAVE: CLARIFICATION
CDO/P&HRD-PM/72/2015 - 16 DATED 3/12/2015

STATE BANK DEBIT CARD MODIFICATION IN ISSUANCE STRATEGY IN LINE WITH RBI GUIDELINES ISSUANCE OF ALL NEW DEBIT CARD AS EMV CHIP + PIN CARDS
CS&NB/CS&NB-DEBITCRD/19/2015 - 16 DATED 4/12/2015

NRI SERVICES: TRANSFER OF FUNDS FROM NRO ACCOUNT TO NRO ACCOUNT
NBG/PBBU/NRI-GEN/45/2015 - 16 DATED 7/12/2015

BUSINESS CORRESPONDENT (BC) CHANNEL VISIT TO BC OUTLETS BY LINK BRANCH OFFICIALS
RABG/RB-AC-AC/17/2015 - 16 DATED 8/12/2015

PBBU: CAR LOANS DISBURSEMENT THROUGH RTGS/NEFT
NBG/PBU/AL-AUTOLOAN/43/2015 - 16 DATED 9/12/2015

SAVINGS BANK CUM OVERDRAFT PRODUCT (SB-OD) - MUDRA LOAN OVERDRAFT UPTO RS. 5000/- UNDER PMJDY MODIFICATIONS IN LOAN PROCEDURE
RABG/RB-AC-AC/18/2015 - 16 DATED 9/12/2015

INB/ MOBILE BANKING (FREEDOM / STATE BANK ANYWHERE) ACTIVATION AMONG THE STAFF MEMBERS CAMPAIGN "MAKE ALL STAFF MEMBERS (EXCLUDING SUB STAFF) INB/ MOBILE BANKING ACTIVE USER"
NBG/NBG-INB-INB/6/2015 - 16 DATED 10/12/2015

MIGRATION OF DOCUMENTS TO RACPC/RASMECCC
NBG/PBU/AL-AUTOLOAN/44/2015 - 16 DATED 15/12/2015

IMPROVING CREDIT SKILLS IN THE BANK
CDO/P&HRD-LANDD/75/2015 - 16 DATED 15/12/2015

INDIAN INSTITUTE OF BANKING AND FINANCE DISCONTINUATION OF ISSUING COMPLETION MEMORANDUM FOR JAIIB/CAIIB CANDIDATES
CDO/P&HRD-IR/76/2015 - 16 DATED 18/12/2015

CUSTOMER TRANSACTIONS AT SBI ATM UNSUCESSFUL TRANSACTIONS AND SUCCESSFUL BUT DISPUTED TRANSACTIONS-MODIFICATION IN STANDARD OPERATING PROCEDURE (SOP)
NBG/ATM-NBG-NBG/4/2015 - 16 DATED 19/12/2015

REVISION IN PENSION AND FAMILY PENSION OF ELIGIBLE MEMBERS OF THE FUND WHO RETIRED/RETIRE ON OR AFTER 1.11.2012
CDO/P&HRD-PM/77/2015 - 16 DATED 21/12/2015


STAFF MISCELLANEOUS REIMBURSEMENT OF COST OF GLUCOMETER THROUGH HRMS
CDO/P&HRD-PM/79/2015 - 16 DATED 28/12/2015

NRI SERVICES: LETTER OF AUTHORITY FOR OPERATION OF NRI ACCOUNTS
NBG/PBBU/NRI-DEPOSIT/50/2015 - 16 DATED 29/12/2015

PERSONAL BANKING SAFE DEPOSIT LOCKER CAMPAIGN: IMPROVING OCCUPANCY PERCENTAGE 01.01.2016 TO 31.03.2016
NBG/PBU/LIMA-SDL/23/2015 - 16 DATED 30/12/2015

REVISION IN SERVICE CHARGES
NBG/BOD-SC/71/2015 - 16 DATED 31/12/2015

HOME LOAN FESTIVAL OFFER WAIVER OF PROCESSING FEE EXTENSION UPTO 31.03.2016
NBG/RE,H&HD-HL/30/2015 - 16 DATED 31/12/2015



**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.